ఆటోలకు స్టాండ్లు కరువు


మొగల్తూరు రోడ్డులో నిలిపిన ఆటోలు

నరసాపురం: పట్టణంలో ఆటోల సమస్య నానాటికీ తీవ్రమవుతోంది. ఆటోలను ఇష్టానుసారం రోడ్లమీదే నిలపడంతో ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. మితిమీరిన వేగంతో ఆటోలను తిప్పడం, కనీస వయస్సు లేని చిన్నచిన్న పిల్లలు సైతం ఆటో డ్రైవర్ల అవతారం ఎత్తడంతో ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. పట్టణంలో దాదాపు 400 పైగా ఆటోలున్నాయి. అయితే ఆటోలను నిలపడానికి ప్రత్యేకంగా స్టాండ్స్ లేకపోవడం ఇబ్బందులను తెచ్చిపెడుతోంది. డ్రైవర్లు ఎక్కడ పడితే అక్కడ ఆటోలను నిలిపేయడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా బస్టాండ్, గుర్రపుబళ్ల స్టాండ్, ఎండు చేపల మార్కెట్ ప్రాంతాల్లో ఆటోల సమస్య ఎక్కువగా ఉంది. ఈ ప్రాంతాల్లో వందల కొద్దీ ఆటోలను రోడ్ల మీదే నిలిపేస్తున్నారు. రద్దీగా ఉండే బస్టాండ్, గుర్రపు బళ్ల స్టాండ్ వద్ద ఆటోల కారణంగా ప్రమాదాలు ఎక్కువవుతున్నాయి. గడిచిన రెండేళ్లల్లో పట్టణంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా ఈ రెండు ప్రాంతాల్లోనే జరిగాయి. అసలే ఇరుకుగా ఉండే ఈ ప్రాంతాల్లో ఆటోలు ఇష్టానుసారం నిలిపి ఉంచడంతో పరిస్థితి మరింత ప్రమాదంగా మారుతుంది.

పట్టించుకోని పోలీసులు

ఆటోలను మితిమీరిన వేగంతో తిప్పడం, పరిమితికి మించి జనాన్ని ఎక్కించుకోవడం సాధారణంగా మారిపోయింది. ఇక కనీస వయసు కూడా లేని వారు ఆటోలను నడుపుతూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. ఆటోలపై దృష్టి పెడతామని, ఆటో డ్రైవర్లకు గుర్తింపు కార్డులిస్తామని, కనీస వయస్సు లేని వారు ఆటోలను నడపకుండా చర్యలు తీసుకుంటామని గతంలో ప్రకటించిన పోలీస్ శాఖ పట్టించుకున్న దాఖలాలు కనిపించలేదు. ఆటోలకు ప్రత్యేకంగా స్టాండ్ లేకపోవడంతో, ఎక్కడ పడితే అక్కడ నిలుపుతున్నారు. కొత్తగా గడ్డిబజార్ సెంటర్, కనకదుర్గ ఆలయం వద్ద కూడా ఇష్టానుసారం ఆటోలు నిలుపుతుండడంతో స్థానికులు, అటుగా వెళ్లే వారు అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా పోలీస్‌శాఖ దృష్టి పెట్టి సమస్యను పరిష్కరించాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

విద్యా సామగ్రి అందజేత


మొగల్తూరు: పీపీతోట ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కిట్లను అందిస్తున్న నాయకులు

మొగల్తూరు: విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించి ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని జెడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాపూజీ సూచించారు. మండలంలోని రామన్నపాలెం పంచాయతీ పీపీతోట ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు గురువారం విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న కిట్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు పుస్తకాలు, బెల్ట్‌లు, సాక్స్, బ్యాగ్‌లతో కూడిన కిట్లను అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ బందెల ఏలీషా, ఉప సర్పంచ్ మేకల పరుశురామ్, వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు, ఎంపీటీసీ సభ్యురాలు అయితం ధనలక్ష్మి, ఆకన దుర్గ, నాయకులు ఆకన దొరబాబు,అనంత సుబ్రమణ్యం, హెచ్ఎం పి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు వినియోగించుకోవాలి

నరసాపురం: విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వినియోగించుకోవాలని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ సూచించారు. గురువారం పట్టణంలోని రుస్తుంబాధ కొత్తపల్లి సుబ్బారాయుడు హైస్కూల్‌లో ప్రభుత్వ విద్యాకానుక కిట్స్ పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే విద్యార్థులకు కిట్స్ అందించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకీరామ్, మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, వైస్ చైర్‌పర్సన్ కామన నాగిని, మున్సిపల్‌కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, ఎంఈఓ డి.పుష్పరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

పెనుగొండలో..

పెనుగొండ: ప్రభుత్వం సమకూర్చిన విద్యాసామగ్రిని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని పెనుగొండ గ్రామసర్పంచ్ నక్కా శ్యామల సోని శాస్త్రి పిలుపునిచ్చారు. పెనుగొండలోని ఎస్వీకేపీ బాలికోన్నత పాఠశాలలో ప్రభుత్వం సమకూర్చిన బ్యాగులు, నోట్‌బుక్స్ తదితర విద్యాసామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి ఇష్టంగా చదివినట్‌లెతై జీవితంలో ఉన్నత శిఖరాలను అందుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు వెలిచేటి బాబూ రాజేంద్రప్రసాద్, వేండ్ర రాము, గుత్తుల లోకేష్, కొండవీటి శ్రీనివాసరావు, గుర్రాల సూరిబాబు, కానూరు అర్జున్, పులిగోరు రవికుమార్, మద్దింశెట్టి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

దేవ జెడ్పీపాఠశాలలో...

మండలంలోని దేవ జెడ్పీహైస్కూల్‌లో గురువారం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, విద్యాసామగ్రి పంపిణీ చేశారు. పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులంతా తల్లిదండ్రుల కలలకు అనుగుణంగా బాగా చదివి ఉన్నతస్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నల్లూరి సత్యనారాయణ, మన్నే శ్రీహరి, సబ్బితి రాజారత్నం, జుత్తుగ ఆంజనేయులు పాల్గొన్నారు.

చదువుతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు

పోడూరు: చదువుతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్ ఏర్పడుతుందని పెనుమదం సొసైటీ మాజీ చైర్మన్ దొంగ సూర్యప్రసాద్ అన్నారు. గుమ్మలూరు ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులకు విద్యాసామగ్రి కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు పోటీతత్వంతో చదువుతూ చదువులో రాణించాలన్నారు. కార్యక్రమంలో సర్వశిక్షా అభియాన్ ఏఈ వర్ధనపు వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ కుక్కల దుర్గారావు, జనసేన మండల కమిటీ అధ్యక్షుడు రావి హరీష్‌బాబు, పితాని సూర్యనారాయణ, కడలి నాగలక్ష్మి, కొత్తలంక విజయ్, యెల్లమెల్లి ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

నడిపూడిలో..

నడిపూడి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గురువారం పాఠ్యపుస్తకాలు, విద్యాసామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన ఉపాధ్యక్షుడు దానయ్య, బాబి భాస్కర్, నడిపూడి వెంకన్న, కొజు శ్రీనివాస్, కురాకుల సుభాష్, గుత్తుల సాయి పాల్గొన్నారు.

వడలి గ్రామంలో...

వడలి గ్రామంలో కాసాని విజయలక్ష్మి ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు స్కూల్‌కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-1 డి.సుధాకర్, ఎంఈఓ-2 పి.రామకృష్ణ, కూటమి నాయకులు ఉప్పలపాటి చంటి, బుల్లియ్య, బుర్రా నాగేశ్వరరావు, నాగూర్, అంగర ప్రసాద్ పాల్గొన్నారు.


నరసాపురం: విద్యార్థులకు విద్యాకానుక కిట్స్ పంపిణీ చేస్తున్న నాయకులు


గుమ్మలూరు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ చేస్తున్న దృశ్యం


పెనుగొండలో విద్యాసామగ్రి కిట్లు పంపిణీ చేస్తున్న గ్రామసర్పంచ్ నక్కా శ్యామలాసోనీ

క్లుప్తంగా

ముత్యాలమ్మ హుండీ ఆదాయం లెక్కింపు


హుండీ ఆదాయం లెక్కింపును పర్యవేక్షిస్తున్న అధికారులు, పాలకవర్గ సభ్యులు

మొగల్తూరు: మండలంలోని ముత్యాలపల్లిలో ఉన్న శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారి హుండీ ఆదాయన్ని గురువారం లెక్కించారు. సుమారు 60 రోజులు కాలానికి గాను రూ.13,67,115లు ఆదాయం లభించినట్లు ఈఓ డి.రామకృష్ణంరాజు తెలిపారు. ఈ లెక్కింపులో దేవదాయ ధర్మాదాయ ఇన్‌స్పెక్టర్‌లు వి.వెంకటేశ్వరరావు, సత్యనారాయణ రాజు, ఆలయ చైర్మన్ దాసరి మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

పశువులకు గొంతువాపు నివారణ టీకాలు వేయించాలి


వద్దిపర్రు గ్రామంలో పశువులకు టీకాలు వేస్తున్న వెటర్నరీ అధికారులు, సిబ్బంది

పోడూరు: ప్రస్తుత వర్షాకాల సీజన్‌లో పశువులన్నింటికీ గొంతువాపు నివారణ టీకాలు వేయించాలని వెటర్నరీ ఏడీ డాక్టర్ జయకర్ జాన్సన్ పాడిరైతులకు పిలుపునిచ్చారు. వద్దిపర్రు గ్రామంలో గురువారం గొంతువాపు నివారణ టీకాలు వేసే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏడీ జాన్సన్ మాట్లాడుతూ వర్షాకాలంలో గేదెలకు సోకే ప్రాణాంతక వ్యాధుల్లో గొంతువాపు ఒకటన్నారు. ఈ వ్యాధి ఏడాదిలో ఎప్పుడైనా సోకుతుందనీ, కానీ వర్షాకాలంలోనే ఈ వ్యాధిని గుర్తించవచ్చన్నారు. నదీపరీవాహక ప్రదేశంలో డెల్టాప్రాంతంలో ఉండే పశువులకు ఈ వ్యాధి ఎక్కువగా సోకుతుందన్నారు. ఈ వ్యాధిని నివారించడానికి ముందస్తు చర్యల్లో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో షెడ్యూల్ వారీగా టీకాలు వేస్తున్నామన్నారు. కాబట్టి పాడిరైతులంతా తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ మహేష్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ఏఎస్ఎన్ఎం కళాశాలలో సెమిస్టర్ ఫలితాల విడుదల


ఏఎస్ఎన్ఎం కళాశాలలో సెమిస్టర్ ఫలితాలు విడుదల చేస్తున్న దృశ్యం

పాలకొల్లు సెంట్రల్: స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2, 4వ సెమిస్టర్ ఫలితాలను గురువారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి రాజరాజేశ్వరి విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజరాజేశ్వరి మాట్లాడుతూ మే మొదటి వారంలో ఈ రెండు సెమిస్టర్ పరీక్షలు నిర్వహించామని వివరించారు. 2వ సెమిస్టర్‌లో మొత్తం 166 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొనగా 83.13 శాతంతో 138 మంది ఉత్తీర్ణులయ్యారని అలాగే 4వ సెమిస్టర్‌లో 150 మంది విద్యార్థులు పాల్గొనగా 64.67 శాతంతో 97 మంది విద్యార్థులు ఉత్తీర్ణ సాధించారన్నారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణులైన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ టి. కృష్ణ, ఎగ్జామ్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవాలు

యలమంచిలి: గుంపర్రు పంచాయతీ సుంకరపాలెంలో ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక, సుబ్రహ్మణ్య ప్రయుక్త శ్రీ అభయాంజనేయస్వామి ఆలయ తృతీయ వార్షికోత్సవాలు శుక్రవారం నుంచి ఆదివారం వరకు మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ఉన్న ధ్వజ స్తంభానికి ఇత్తడి కవచం గ్రామానికి చెందిన రిటైర్డ్ డీవైఈఓ కొంపెల్ల వెంకట సూర్య సత్యనారాయణమూర్తి సహకారంతో తొడుగుతున్నట్లు చెప్పారు. గురువారం నిర్వాహకులు విలేకరులతో మాట్లాడుతూ ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ఉదయం సంకల్పం, గణపతి పూజ, సాయంత్రం లక్ష తులసి పూజ, ఆంజనేయ హోమం శనివారం ఉదయం నుంచిఆదివారం ఉదయం వరకు ఏకాహ భజన, ఆదివారం ఉదయం ధ్వజ స్తంభానికి ఇత్తడి తొడుగు అలంకరణ, సాయంత్రం స్వామి వారి పల్లకీ ఊరేగింపు రాత్రి అన్న సమారాధన నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు వివరించారు. పూజా కార్యక్రమాలన్నీ ఆలయ అర్చకులు వేదాంతం సుబ్రహ్మణ్యం పర్యవేక్షణలో మానేపల్లి సత్యనారాయణ (చిన్నబాబు) ఆధ్వర్యంలో జరుగుతాయన్నారు.

రూరల్ సర్కిల్ కార్యాలయంలో అన్న క్యాంటీన్


రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు

నరసాపురం: స్టీమర్‌రోడ్డులో ఉన్న నరసాపురం రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. గతంలో ఖాళీగా ఉన్న ఈ భవనంలో రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. అయితే కొత్తగా ఏర్పడ్డ కూటమి ప్రభుత్వం అన్న క్యాంటీన్‌లు ప్రారంభించాలని నిర్ణయించడంతో మున్సిపాలిటీ స్థలంలో నిర్మించిన ఈ భవనంలోనే అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయనున్నారు. దీంతో మున్సిపల్ కమిషనర్ భవనం ఖాళీ చేయాల్సిందిగా పోలీస్‌శాఖకు నోటీసు ఇచ్చారు. గురువారం మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీసు శాఖ భవనాన్ని ఖాళీ చేసి ఇవ్వగానే అన్న క్యాంటీన్ ఏర్పాటుకు అనుగుణంగా మరమ్మతులు చేపడతామని చెప్పారు.

నేడు టిడ్కో ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిపివేత

పాలకొల్లు సెంట్రల్: పట్టణంలో టిడ్కో సబ్‌స్టేషన్‌లో విద్యుత్ మరమ్మతులు పనుల్లో భాగంగా ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.సురేష్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. శుక్రవారం టిడ్కో సబ్‌స్టేషన్ పరిధిలోని ఎల్ అండ్‌టీ గృహాలు, దిగమర్రు, పెంకుళ్లపాడు, అయ్యప్పస్వామి టెంపుల్ ప్రాంతాల్లో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు వివరించారు.

పెళ్లి చేసుకుంటానని మోసం చేశాడని ఫిర్యాదు

పాలకొల్లు అర్బన్: ప్రేమించి, పెళ్లి చేసుకుంటానని చేసిన వ్యక్తిపై రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. యలమంచిలి మండలం గుంపర్రు శివారు కడిమిపుంతకు చెందిన యువతిని పాలకొల్లు మండలం శివదేవునిచిక్కాలకు చెందిన నల్లి సతీష్ అనే వ్యక్తి గత కొంతకాలంగా ప్రేమిస్తున్నాని చెప్పి, పెళ్లి చేసుకుంటానని మోసం చేశారు. బుధవారం యువతి ఇంటికి వెళ్లి ఆమెను బలాత్కరించబోయినట్లు పాలకొల్లు రూరల్ పోలీసులకు యువతి ఫిర్యాదు చేసింది. దీంతో రూరల్ సీఐ కుడిపూడి సతీష్ ఆధ్వర్యంలో ఎస్సై డి.హరికృష్ణ కేసు నమోదు చేశారు.

లీగల్ మెట్రాలజీ అధికారుల దాడులు

పెంటపాడు: మండలంలోని ప్రత్తిపాడులో లీగల్ మెట్రాలజీ అధికారులు గురువారం దాడులు చేశారు. ఈ సందర్భంగా స్థానిక సూర్య దాల్ కంపెనీలో తనిఖీలు నిర్వహించారు. సరుకును, రిజిష్టర్‌ను పరిశీలించారు. ఈ దాడిలో తూకంలో తేడా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. లీగల్‌మెట్రాలజీ ప్రకారం సరుకుపై ఎ1 కేసులు నమోదు చేసి సరుకును సీజ్ చేశారు.

రామన్నపాలెంలో ఫ్యామిలీ ఫిజీషియన్


పులపర్తివారితోటలో నిర్వహించిన శిబిరంలో చిన్నారులను పరీక్షిస్తున్న డాక్టర్ లక్ష్మీ పార్వతి



నాగరాజుపేటలో ఫ్యామిలీ ఫిజీషియన్ శిబిరంలో బాలింతలకు సలహాలిస్తున్న దృశ్యం

మొగల్తూరు: గ్రామాల్లో నిర్వహిస్తున్న ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మొగల్తూరు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు లక్ష్మీ పార్వతి కోరారు. మండలంలోని రామన్నపాలెం-1 సచివాలయ పరిధిలోని పులపర్తివారితోటలో గురువారం నిర్వహించిన ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఫ్యామిలీ ఫిజీషియన్ శిబిరం ద్వారా రోగులను పరీక్షించడం ద్వారా వెంటనే రోగులకు వైద్య సేవలు అందించవచ్చున్నారు. గ్రామంలోని బాలింతలను, గర్భిణులను, చిన్నారులను లేవలేని పరిస్థితుల్లో ఉన్న రోగులను పరీక్షించారు. ఈ సందర్భంగా సచివాలయానికి వచ్చిన వారితో పాటు గ్రామంలోని రోగులను సుమారు 88 మందిని పరీక్షించి మందులు అందించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది సావిత్రి, ఎంపీహెచ్ఎస్ కె.శ్రీనివాసరావు, వై.తబిత, ఆశ కార్యకర్తలు కుమారి, గజలక్ష్మి, పరమేశ్వరి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

పాలకొల్లులో..

పాలకొల్లు అర్బన్: ప్రజలకు ఆరోగ్య సేవలు అందిండానికి ఇంటి వద్దనే ఫ్యామిలీ ఫిజీషియన్ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని మెడికల్ ఆఫీసర్ డా. సత్యసౌజన్య అన్నారు. మండలంలోని నాగరాజుపేటలో గురువారం ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. బాలింతలు, గర్భిణ/లను పరీక్షించి ఆరోగ్య సలహాలిచ్చారు. నాగరాజుపేటలో 542 మందిని పరీక్షించి ఆరోగ్య సలహాలు ఇచ్చారు. ఎంఎల్‌హెచ్‌పీ దివ్య, ఏఎన్ఎం సరళా ప్రకాష్, డీఈఓ సురేష్, ఆశ వర్కర్లు పాల్గొని రోగులకు సేవలందించారు.

ఎర్ర రక్త కణాల వ్యాధిపై అవగాహన


లంకలకోడేరు పీహెచ్‌సీ ఆవరణలో కరపత్రం ఆవిష్కరిస్తున్న దృశ్యం

పాలకొల్లు అర్బన్: తల్లిదండ్రుల నుంచి పిల్లలకు సంక్రమించే వ్యాధుల్లో ఎర్ర రక్త కణాల తగ్గిపోవడం తీవ్రమైన వ్యాధిగా పరిగణించాలని లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డా. ఎం నవ్య జీవన్ పేర్కొన్నారు. స్థానిక పీహెచ్‌సీ ఆవరణలో ఏఎన్ఎం, ఆశ, ఎంఎల్‌హెచ్‌పీ సిబ్బందికి గురువారం అవగాహన కల్పించారు. అనంతరం వ్యాధికి సంబంధించిన బ్రోచర్‌ను ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. గ్రామాల్లో ఈ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని సూచించారు. వ్యాధి లక్షణాలను తెలియజేయాలని కోరారు. రక్త కణాల సంఖ్య తగ్గిపోవడం, రక్తహీనత కారణంగా తీవ్రమైన ఒళ్లు నొప్పులు, కీళ్ల నొప్పులు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు కలగడం, తరచుగా అంటు వ్యాధులకు గురికావడం, గర్భధారణ సమయంలో ఇబ్బందులు కలగడం, అంగవైకల్యం రావడం తదితర లక్షణాలు ఎర్ర రక్త కణాల తగ్గిపోవడం రోగులు ఇబ్బందులు పడుతుంటారన్నారు. ఆయా గ్రామాల్లోని ఆరోగ్య ఉపకేంద్రాల్లో పనిచేసే ఆశ వర్కర్, ఏఎన్ఎం ఇంటింటికీ తిరిగి సర్వే చేసే సమయంలో ఇటువంటి లక్షణాలతో బాధపడే వారిని గుర్తించి వారికి ఆరోగ్య సలహాలు అందించడంతో పాటు ప్రభుత్వాసుపత్రిలోని వైద్యులకు సిఫార్సు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ పి.ఎలిజబెత్, ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు, ఫార్మాసిస్టు పీవీ స్వామి తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ శాఖలో పని చేయడం అదృష్టం


నరసాపురంలో రిటైర్డ్ తహసీల్దార్లను సత్కరిస్తున్న దృశ్యం


పోడూరులో రెవెన్యూ దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

నరసాపురం: ప్రజలకు అత్యంత చేరువుగా ఉండే రెవెన్యూ శాఖలో పని చేయడం అదృష్టమని నరసాపురం ఆర్డీఓ ఎం.అచ్యుత్‌అంబరీష్ అన్నారు. గురువారం రెవెన్యూ దినోత్సవాన్ని స్థానిక ఆఫీసర్స్‌క్లబ్‌లో ఘనంగా నిర్వహించారు. రిటైర్డ్ తహసీల్దార్లు ఆత్మూరి వెంకటనర్సయ్య, ఏవీహెచ్‌బీ సుధీర్‌లను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో రెవెన్యూ శాఖకు ప్రజలతో నిత్యం అనుబంధం ఉంటుందని చెప్పారు. ప్రజలకు ఎక్కువ సేవ చేసే అవకాశం కూడా రెవెన్యూ శాఖకు మాత్రమే ఉంటుందని అన్నారు. ప్రజల్లో కష్టపడి పనిచేసే రెవెన్యూ అధికారులకు తగిన గుర్తింపు కూడా ఉంటుందని చెప్పారు.

రెవెన్యూ సిబ్బంది బాధ్యతాయుతంగా సేవలందించాలి

పోడూరు: పరిపాలనలో ఎంతో కీలకమైనశాఖ రెవెన్యూశాఖ అని, రెవెన్యూ సిబ్బంది ప్రజలకు సేవలందించడంలో ఎంతో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్థానిక తహసీల్దార్ బీవీవీ మురళీకృష్ణ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద గురువారం తహసీల్దార్ మురళీకృష్ణ అధ్యక్షతన రెవెన్యూ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రెవెన్యూశాఖ విశిష్టత ప్రతిబింబించే విధంగా రెవిన్యూ రికార్డులు, అకౌంట్ రికార్డులు, కుల, ఆదాయ, ఫ్యామిలీ ధ్రువీకరణపత్రాలను సిబ్బంది ప్రదర్శించారు. రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగులైన తామాడ సత్యనారాయణ, మోగంటి రామలింగేశ్వరశర్మ, మేడపాటి గంగిరెడ్డి లను తహసీల్దార్ మురళీకృష్ణ, వీఆర్‌ఓలు, సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీటీ రాజేష్, ఆర్ఐ కె.రాంబాబు, సీనియర్ అసిస్టెంట్ పి.త్రిమూర్తులు, జూనియర్ అసిస్టెంట్ సీహెచ్ శ్రీనివాసరావు, మండల సర్వేయర్ మూర్తి పాల్గొన్నారు.

మెరిట్ విద్యార్థులకు సత్కారం


ఇంటర్ మెరిట్ విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ అందజేస్తున్న డాక్టర్ ఎం విజయసింహారెడ్డి

పెనుమంట్ర: గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాలలో చదివి ఇంటర్‌లో బాలికలు ఉత్తమ ఫలితాలు సాధించడం అభినందనీయమని ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎంవీ విజయసింహారెడ్డి అన్నారు. ఇటీవల వెలువడిన ఇంటర్ ఫలితాలలో మెరిట్ సాధించిన ఆంధ్రా అసోసియేషన్ యూకే జూనియర్ కళాశాల విద్యార్థులకు గురువారం కళాశాల ఆవరణలో జరిగిన సభలో గోల్డ్ మెడల్స్‌తో సత్కరించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న విజయసింహారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ బాలికల విద్యకోసం కొందరు దాతలు ట్రస్టుగా ఏర్పడి ఇక్కడ కళాశాల ఏర్పాటు చేయడం అభినందనీయమని ఈ కళాశాలలో చదువుతున్న పేద బాలికలు ఉత్తమ ఫలితాలు సాధించడం కళాశాలకే గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ప్రథమ స్థానం సాధించిన ఎస్.తరణి సాయి సంతోషిణికి, డాక్టర్ ఎంవీ రామకృష్ణారెడ్డి, టీవీ రాఘవరెడ్డి ఫౌండేషన్‌ల ఆధ్వర్యంలో గోల్డ్ మెడల్, జూనియర్ ఇంటర్‌లో ప్రథమ స్థానం సాధించిన పి.నాగశ్రీవల్లి, శ్రీలక్ష్మీసూర్య, పి.జయమహాలక్ష్మిలకు సిల్వర్ మెడల్స్‌ను అందజేశబూరు. కార్యక్రమంలో కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు తేతలి గుర్రెడ్డి, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ తమనంపూడి రామారెడ్డి, డాక్టర్ టి.లేఖన, ప్రిన్సిపాల్ కె సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Sri Mathee Parvathi, W/o. Durga Prasad, aged 33 years, resident of D.No. 5-184, Ramarajulanka, Malikipuram Mandal, Dr B.R.Ambedkar Dist., applied for loan from my client M/s. Shriram Finance (P) Ltd., Narasapur Branch. On the security of the property of Sri Mathee Parvathi, W/o. Durgaprasad, aged 33 years, resident of D.No. 7-155, Ramannapalem, Mogulthur Mandal, West Godavari Dist., A.P. below. If anybody having or attachments over the property should inform to the undersigned within three days from this day.

Schedule

West Godavari District, Mogultur Mandalam, Mogulture Gram Panchayat area, Modulator Village accounts zeriothy dry land coverd by R.S.No.630/2 out of total extent of Ac. 5.41 cents an extent of Ac. 0.11½ cents 556.6 Sq.yards of vacant land is nearby D.No.5-184 is bounded by East : 14 Feets Road and Chinta Venkata Reddy land, 70 feets; South : Land of Mathe Parvathi, 6408 feets; West : Canal; North : Land of Chinta Venkateswarlu

20-06-2024 Razole — Mylavarapu Raviram B.Sc., B.L., Advocate, Razole, A.P.